


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 22 నవంబర్ 2025

పేజీలు 8


# అభివృద్ధికి "రాజు"




## రాజంపేటకు మహర్దశ





* బయో గ్యాస్‌తో మారనున్న రూపు రేఖలు,,
* ప్రభుత్వ దృష్టి రాజంపేట వైపు
* చాపకింద నీరులా అభివృద్ధి కోసం టీడీపీ ఇంచార్జ్ కృషి
* రాజంపేట అభివృద్ధికి కీలక మలుపు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేటలో 200 కోట్ల రూపాయలతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌కు మార్గం సుగమం కావడం స్థానిక అభివృద్ధి చరిత్రలో ఒక కీలక మలుపుగా మారింది. ఈ ప్రాజెక్ట్ రాజంపేటకు రావడానికి కారణం కంపెనీల ఆసక్తి మాత్రమే కాదు, టీడీపీ రాజంపేట ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు చేసిన నిరంతర కృషే అన్నది ఇప్పుడు ప్రతి వర్గంలోనూ వినిపిస్తున్న మాట. రిలయన్స్ ప్రతినిధులతో సమావేశాలు,వందల ఎకరాల భూమి ఎంపికలో జరిగిన ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్లు, అధికారులతో మళ్లీ మళ్లీ ఫాలోఅప్ చేయడం ఇవి అంతా రాజు నాయకత్వంలోనే జరిగాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఒక్కటే కాదు, ఇప్పుడు రిలయన్స్ అడుగుపెట్టడంతో మరిన్ని పరిశ్రమలు రాజంపేట వైపు తిరిగి చూడడం మొదలు పెడతాయి. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, రీసైక్లింగ్ యూనిట్లు, లాజిస్టిక్స్ కంపెనీలు కూడా రాజంపేటలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని పరిశ్రమ వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. ఇది ఏ మాత్రం యాదృచ్ఛికం కాదని, రాజు కృషి రాజంపేటపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచిందని విశ్లేషకులు చెబుతున్నారు.

మిగతా 2లో

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

-రాజంపేటకు బయోగ్యాస్‌ను కేటాయించినందుకు ధన్యవాదాలు

-నారా లోకేష్‌ని కలిసిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేసి ప్రజల్లో ప్రభుత్వం పనితీరుపై మంచి అభిప్రాయం వచ్చేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సూచించినట్లు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని రాజంపేట టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేసి బయోగ్యాస్ ను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశామని, ఎన్డీఏ కూటమి




మిగతా 2లో

## టీ స్టాల్, బెల్ట్ షాప్ పోటాపోటీ





-24 గంటలు మద్యం అందుబాటులో -ఉదయం లేస్తూనే ఎగబడుతున్న మందుబాబులు,,

-టీ తాగుతున్నట్లు తాగేస్తున్న వైనం,, -టీ దుకాణాలకు పోటీగా బెల్టు షాపుల నిర్వహణ,,,

-అధికారుల సహకారానికి సలాం కొడుతున్న మద్యం వ్యాపారులు,,

-ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ఎక్సైజ్ అధికారులు

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్** టీ దుకాణాలకు పోటీగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, ఒకవేళ టీ దుకాణాలు ఉదయం నాలుగు గంటలకే ఓపెన్ కాకపోయినా ఫోన్ చేస్తే చాలు మద్యం అందించేందుకు మొబైల్ మద్యం షాపులు కూడా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కొనసాగుతున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. ఈ వ్యవహారం బెల్ట్ షాపుల నిర్వాహకులకు వారికి మందు సరఫరా చేస్తున్నా వ్యాపారులకు బాగానే ఉన్నా, బెల్టు పేరుతో మద్యం ప్రియులకు 24 గంటలు మద్యం సరఫరా చేస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్న వ్యాపారాలతో పాటు అందుకు సహకరిస్తున్న వారు కూడా బాగానే లాభ పడుతున్నారని జోరుగా విమర్శలు వినిపిస్తున్నాయి. అర్ధరాత్రి తెల్లవారుజామున అనే తేడా లేకుండా పల్లె పల్లెకు మద్యం చేరుతూ ప్రస్తుతం నిత్యవసర దుకాణాల్లో కూడా చాలా చోట్ల మద్యం దొరకడం, కూల్ డ్రింక్ షాపులు బార్లుగా మారిపోవడంతో అసలు బెల్ట్ షాప్ అనే పేరు పలకడం కంటే నిత్యవసర మద్యం షాపుగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట మండలాలలో బెల్ట్ జోరు పల్లెల్లో హోరెత్తుతోంది.

### ఆదాయమే పరమావధి

బెల్ట్ షాపులను అరికట్టవలసిన అధికారులు ఆదాయమే పరమావధని మద్యం వ్యాపారులతో

మిగతా 2లో

# శ్రీనివాసపురం రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్ నిశాంత్ కుమార్



**చిన్నమండెం, మేజర్ న్యూస్:** చిన్న మండెం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో గల శ్రీనివాసపురం రిజర్వాయర్ ను శుక్రవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నమండలి మండలం వచ్చినప్పటికీ ఆయన చెప్పిన అన్ని ప్రాజెక్టులకు నీరు నింపడమే మా ఉద్దేశం అని నిర్లక్ష్యం చేసే పరిస్థితి లేదని చెప్పడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు చిన్నమండెం ఎంపీడీవో ఆదినారాయణ నరసింహులు ఏఎస్ఐ రఘురామయ్య ప్రాజెక్టు ను పరిశీలించి త్వరలో కాలువల ద్వారా ప్రాజెక్టుకు నీళ్లు అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు ఇక్కడ వర్షాల వల్లే నీటి నిలువ ఉండడంతో అతి తక్కువ నీటితో ఈ ప్రాజెక్టు కింద 25 వేల ఎకరాలు భూమిని సాగు చేయడం సాధ్యపడకపోవడం తో ప్రాజెక్టుకు కాలువల ద్వారా నీటిని అందించిన తర్వాత ఈ ప్రాజెక్టు కింద ఉన్నటువంటి అన్ని గ్రామస్తుల్లో ప్రజలు తమ పొలాలను సాగు చేసుకోవడం జరుగుతుందని ఈ ప్రాజెక్టుకు అతి త్వరలో నీటిని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కింది స్థాయి అధికారులతో చర్చించినట్లు అధికారులు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి టిడిపి నేత సుకుమార్ బాబు చేయూత

### - పెళ్లి కానుకగా వస్త్రాలు,బియ్యం,నగదు అందజేత



**రామసముద్రం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, విశ్రాంత విజిలెన్స్ డి.ఎస్.పి సుకుమార్ బాబు ఆయన సతీమణి సులోచనలు నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లె మండలం,బండమీదపల్లిలో ఓ కుటుంబానికి చెందిన యువతికి వివాహం కుదిరింది.అయితే వారు కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు.విషయం తెలుసుకున్న సుకుమార్ బాబు దంపతులు యువతి వివాహానికి పెళ్లి కానుకగా వస్త్రాలు,బియ్యం,నగదు అందజేశారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలతోపాటు సేవాకార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం పట్ల ఆనందంగా ఉందన్నారు.ఇప్పటికే ప్రగతి దాత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబుల స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితమవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవికుమార్ మరియు తెలుగుదేశం కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆటల్లో ప్రతిభ ఉద్యోగంలో నిబద్ధత




**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం పంచాయతీ రాజ్‌శాఖ జూనియర్ ఇంజనీర్ జై సూర్య నాయక్ ఉద్యోగం తో పాటు ఆటల్లో కూడా రాణిస్తూ తనదైన ముద్రను చాటుకుంటున్నారు. బ్యాడ్మింటన్ లో జాతీయస్థాయి క్రీడలకు మండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. తీవ్రమైన ఉద్యోగ ఒత్తిడిలో కూడా ఆట పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూ ప్రత్యేకమైన ఆట తీరుతో సర్వత్ర మన్ననలను అందుకుంటున్నారు.ఇటీవల విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ బాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఛత్తీస్ఘడ్ లేదా గోవా రాష్ట్రాలలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని సాప్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జైసూర్యనాయక్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి బ్యాడ్మింటన్ పట్ల విశేషమైన అభిమానాన్ని కలిగి ఉన్నానని, ఆటపట్ల తనకున్న ప్రేమతోనే నిత్య విద్యార్థులా కృషిచేస్తూ ఉన్నానని, అంతేకాకుండా తీవ్రమైన పని ఒత్తిడిని కూడా తట్టుకుంటూ తన విధి నిర్వహణను కూడా కొనసాగించడానికి శాయి శక్తుల ప్రయత్నిస్తున్నానని, తనకు మరింత ఆదరణ లభిస్తే అంతర్జాతీయ స్థాయిలో దేశం పేరు నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తానని, దేశానికి బ్యాడ్మింటన్ లో ప్రాతినిధ్యం వహించడం తన కల అని ఆయన తెలిపారు.

# ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమం

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి జన నీరాజనం






పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి శ్రీకారం చుట్టిన కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది.శుక్రవారం పెద్దతిప్పసముద్రం మండలం,పోతుపేట పంచాయతీ మరియు టీ.సదుం పంచాయతీలో ప్రతి పల్లెలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు వైకాపా నాయకులు,ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాలు తీసుకొచ్చి సంక్షేమ పాలన అందిస్తే,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.ముఖ్యంగా పిపిపి విధానంతో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు.అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయిన నూతన పింఛన్లు మంజూరు చేయలేదన్నారు.వితంతువులు,ఒంటరి మహిళలు పెన్షను కోసం ఎదురుచూపులు చూస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు.త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్,నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, పి.టి.యం బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథరెడ్డి,పట్టణం వైసిపి కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ,సచివాలయ మాజీ నగర్ జి.చాంద్ బాషా,బిసి కాలనీ బాబా జాన్, బూత్ కమిటీ అధ్యక్షులు సురేంద్ర, ఇంతియాజ్, పెద్దతిప్పసముద్రం నాయకుడు మంజు వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తూ,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,పథకాల ద్వారా లబ్ధిపొందేవారికి జరిగే మేలును వివరించి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని సూచించారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

# ఒంటిమిట్ట సిఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ.నాయకులు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఆంధ్ర భద్రాద్రిగా వీరాజిల్లుతున్న ఏకశిలా



నగరం ఒంటిమిట్ట నూతన సిఐ ను శుక్రవారం నాడు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐకు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య మాజీ వైస్ ఎంపీపీ నామాల వెంకటయ్య టిడిపి సీనియర్ నాయకులు గోసంగి ఐవారయ్య ఒంటిమిట్ట మండలం క్లస్టర్ అధ్యక్షులు తుమ్మలగుంట ఈశ్వరయ్య లు పాల్గొన్నారు.

# టీ స్టాల్, బెల్ట్ షాప్ పోటాపోటీ

**(మొదటి పేజీ తరువాయి)**కుమ్మక్కవుతుండడంతో బెల్ట్ షాపులు ఎక్కడికక్కడ పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇటీవల కాలంలో నకిలీ మద్యం కేసు బయటికి వచ్చినప్పుడు బెల్ట్ షాపులను అరికట్టాలని ప్రభుత్వం ఆదేశించిన అరికట్టడం కాదు కదా కనీసం అటు ఆ విధంగా చర్యలు తీసుకునేందుకు కూడా ఎక్సైజ్ అధికారులు ముందడుగు వేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు మద్యం వ్యాపారులపై జాలి చూపుతూ వారికి నష్టం వస్తుంది వారు ఏం చేయాలి ఇలా అయితే వారు ఎలా వ్యాపారం చేయాలని అధికారులే జాలి చూపిస్తుండడంతో పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ఎక్కడైనా బెల్ట్ షాపులను పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడితే మాత్రం నాయకుల కనుసన్నల్లో కొనసాగే షాపుల వైపు కన్నెత్తు కూడా చూడకుండా, ఎవరైనా జాతరకు లేక పార్టీకో తీసుకు వెళుతున్న మద్యాన్ని పట్టుకొని వారిని వేదించడం తప్ప అధికారులు బెల్టు పై మాత్రం తమ బెల్టు మాత్రం బిగించడం లేదని పలువురు విమర్శలకు గుప్పిస్తున్నారు. మొత్తానికి మత్తు కోసం జోబుకు చిల్లులు పెట్టుకుంటూ సామాన్యులు బెల్టు షాపుల మాయలో పడి నష్టపోతుంటే అదే బెల్టు కు సంపూర్ణ మద్దతు ఇస్తూ అందరూ మాత్రం తమ జేబులను బాగానే నింపుకుంటున్నారనీ, ఇప్పటికైనా నిబంధనల మేర వ్యవహరిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు తెలియజేస్తున్నారు.

# అభివృద్ధికి “రాజు”

**(మొదటి పేజీ తరువాయి)**ఇదిలా ఉండగా, రాజు మాత్రం ఇది మొదటి అడుగు మాత్రమే అని స్పష్టం చేస్తున్నాడు. రాజంపేటను పరిశ్రమల కేంద్రంగా మార్చాలన్నది తన లక్ష్యం అని, ఇప్పటికే మరిన్ని కంపెనీలతో చర్చలు సాగుతున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రిలయన్స్ ప్రాజెక్ట్‌ను రప్పించిన తీరు చూసి రాజంపేట ప్రజలు కూడా “రాజు ఉన్నాడంటే అభివృద్ధి చేరువలోనే ఉంది” అని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇలా చూస్తే రాజంపేటను పరిశ్రమల మ్యాప్‌లో నిలబెట్టే పనిని రాజు ఒక ధృఢ సంకల్పంతో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఇందుకు టిడిపి అధిష్టానంతోపాటు ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తుండడం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, యువనేత నారా లోకేష్‌కు నమ్మకమైన నాయకునిగా రాజు కొనసాగుతుండడంతో రాజంపేటకు కావలసిన సంపూర్ణ సహకారాన్ని అందించేందుకు కూడా ఎటువంటి ఆలోచన చేయడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ కృషి కొనసాగితే రాబోయే రోజుల్లో రాజంపేట పరిశ్రమల హబ్‌గా మారడం తప్పదనే అభిప్రాయం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

# చెరువు కట్టల నాణ్యతను పరిశీలించిన అధికారులు

**చిట్వేలి, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా 20 చెరువులుఉండగా అందులో కీలకమైన చెరువు ఉమ్మడి కడప జిల్లాలోని అతిపెద్ద రెండోవ చెరువుగా పిలవబడే ఎల్లమ్మ రాజు, చెరువు నాణ్యతను అలుగు పరులుతున్న దృశ్యాలను ఆ ప్రాంతంలోని కుంటలు చెరువులను గురువారం, చిట్వేలి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, తుఫాను విపత్తుల సమయంలో చెరువులను పరిశీలించే అధికారిగా ఇరిగేషన్ అధికారి కరిముల్లా ఉపాధి హామీ ఏపీవో నాగరాజు, సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 20 చెరువులు ఉన్నాయని అందులో అతిపెద్ద చెరువుగా పిలవబడే ఎల్లమ్మరాజు చెరువు స్థితిగతులను పరిశీలించామన్నారు. రాజు కుంట పంచాయతీలో చెరువులను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. చిన్న కుంటలను సైతం క్షుణ్ణంగా వాటి నాణ్యత వంటి పరిణామాలను పరిశీలించడం జరిగిందన్నారు. విపత్తుల సమయంలో కుంటలు చెరువులను ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి ఎల్లమ్మరాజు చెరువు అలుగు కొద్దిగా పొర్లి నీరు వస్తున్నాయని వెల్లడించారు. పరిశీలించిన వాటిపై పూర్తి నివేదిక ఉన్నత స్థాయి అధికారులకు అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరులో విజువల్లి క్లీన్ విలేజ్ కార్యక్రమం




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజువల్ క్లీన్ విలేజ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఊటుకూరు గ్రామంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ప్రతి మండలానికి ఒక గ్రామ పంచాయతీని ఎంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఊటుకూరు గ్రామపంచాయతీలో రాజంపేట మండలం ఎంపీడీవో ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి ల ఆధ్వర్యంలో ఇంటింటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించారు. గ్రామంలోని వివిధ చోట్ల గల చెత్తకుప్పలు తొలగించి బ్లీచింగ్ చెల్లించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు తమ ఇళ్ల వద్ద చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా పెట్టుకొని చెత్తను తరలించే వాహనాలలో వేయాలని ప్రజలకు సూచించారు. తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే గ్రామం శుభ్రంగా ఉంటుందని అధికారులు గ్రామ ప్రజలకు తెలియజేశారు.

## పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత




**గాలివీడు,మేజర్ న్యూస్:** పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీడీవో చంద్రమౌళి ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సభా భవనంలో నిర్వహించిన ఎంపీటీసీలకు సర్పంచులకు రెండోరోజు శిక్షణ కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రధానంగా తీసుకుని థీమ్ ఫైవ్‌లో భాగంగా పరిశుభ్రత పసదనము కలిగిన పంచాయితీ పై మూడు రోజుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గ్రీన్ మరియు గ్రీన్ అంబాసిడర్స్ వాటిపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలలోని గిరిన అంబాసిడర్స్ సిఆర్పి లకు తడిచెత్త పొడిచెత్త వేరుగా ఎలాచేయాలి వర్మీ కంపోస్ట్ ఎలా తయారుచేస్తారు అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలని లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం



**కలకడ, మేజర్ న్యూస్:** కలకడ మండలం కలకడ గ్రామపంచాయతీ కొత్తపల్లి, ఇందిరమ్మ కాలనీ నందు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అందరూ పంచాయతీ కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ గార్డులు, సి అర్ పి లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గ్రామంలో ప్రతి ఇంటి నుండి తడి మరియు పొడి చెత్తలను వేరు చేసే సేకరించారు.వీధులను శుభ్రం చేసారు.ప్రతి ఇంటికి వెళ్లి తడి మరియు పొడి చెత్త లను వేరు చేయు విధానంపై అవగాహన కల్పించారు. పొడి చెత్తకు సరుకులు ఇస్తామని వారికి అవగాహన కల్పించారు సేకరించిన పొడి చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించారు.తదుపరి గ్రీన్ అంబాసిడర్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించుటకు చర్యలు చేపట్టవలసిందిగాపంచాయతీ కార్యదర్శులుఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి .భాను ప్రసాద్ , డిప్యూటీ ఎంపీడీవో(ఇంచార్జి )శైలజ , గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి ప్యారిజన్, అందరు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మండలం నందలి అందరు గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ గార్డులు, సి అర్ పి లు పాల్గొనడం జరిగినది.








## కబ్జాదారుల నుండి మా స్థలాలను కాపాడండి

**- డీఎస్పీ మహేంద్రకు బాధితుల వినతి**
**- పత్రాలను పరిశీలించి న్యాయం చేస్తామని డీఎస్పీ హామీ**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న తాము మదనపల్లి మండలం,పోతబోలు గ్రామ పంచాయతీ,సర్వే నెం : 153 నందు 3 ఎకరాల 54 సెంట్లుపైకి ఇంటి జాగాల కోసం వెయ్యబడిన కన్వర్షన్ కాని భాగ్యనగర్ రియల్ సిటీ (వెంచర్) లే ఔట్ నందు ప్లాట్లు కొనుగోలు చేసి ఆ ఫ్లాట్లపై కబ్జాదారుల కన్నుపడిందని,వారి నుండి మా ప్లాట్లను కాపాడాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్రకు భూబాధితులు నారాయణస్వామి,వరప్రసాద్,మల్లి కార్జున శెట్టి,రెడ్డప్ప, వెంకటరమణ తదితరులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సదరు భూమి ప్లాట్లుగా వేయబడిన స్థలం సుమారు 100 కోట్లు విలువ చేస్తుందని,ప్లాట్లపై వై.యస్.ఆర్.సి.పి నాయకుల కన్నుపడిందని,వారి అనుచరులతో కలిసి లేఔట్ నందు వేయబడిన రాళ్లు,గుర్తులను తొలగించి మొత్తం చదును చేసి భౌగోళికంగా దానిని వ్యవసాయ భూమిగా ఫెన్సింగ్ వేయడం జరిగినదన్నారు.అంతేకాకుండా వ్యక్తిగతంగా తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని వీరి కబ్జాలో ఉంచుకున్నారన్నారు.ఆ సర్వే నెంబరు మొత్తం విస్తీర్ణం ఎకరా 3.54 సెంట్లు రోడ్లు పోను 192 ప్లాట్లుగా విభజించి దానిని భాగ్యనగర్ రియల్ సిటి (గ్రీన్ సిటిగా) రిజిష్టర్ నెం : 66గా నమోదు చేసి నెలసరి వాయిదాల పద్ధతిలో సదరు ప్లాట్లు కొనుగోలుదారు అందరి దగ్గర డబ్బులు వసూలు చేసి వారివారి పేరుతో రిజిష్టరు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం సదరు ప్లాట్లను కొలవలేనమని,దీనిపై అన్నమయ్య జిల్లా కలెక్టరుకి పీజీఆర్ఎస్ నందు అర్జీ నెంబరు ఏఎన్ఎంవై 202506161295 అర్జీ సమర్పించడం జరిగిందన్నారు.ఇదే విషయమై ఆగష్టు 25,2025వ తేదీన మదనపల్లె సబ్ ఇన్స్పెక్టర్,తహశీల్దారుకి అర్జీ ఇవ్వగా మదనపల్లి తహశీల్దారు ప్లాట్ల వద్దకు చేరుకొని ప్లాట్లు కొనుగోలు చేసిన వారి దస్తావేజులను పరిశీలించి పక్కగా ఉన్నందున భాదితులకు పొజిషన్ ఇచ్చి,మిగిలిన ప్లాట్లు కొనుగోలు చేసిన వారు వారి వారి దస్తావేజులను పరిశీలన కొరకు తహశీల్దారు వారి కార్యలయంనకు తీసుకొని రావలసినదిగా తెలియజేశారన్నారు.ఆగష్టు 30,2025వ తేదీన ఒక నోటీసు బోర్డు పెట్టడం ఏర్పాటు చేయడం జరిగిందని,తహశీల్దారు వారు పెట్టిన నోటీసును కబ్జాదారులలో ఒకరైన ప్లాట్లకు పక్కనే నివాసం ఉంటున్న వ్యక్తి నోటీసు బోర్డు తొలగించారని ఆరోపించారు.ఈ ప్లాట్లు కొనుగోలు చేసిన వారిలో కొందరు సీనియర్ సిటిజన్లు ఉన్నారని,మాకు న్యాయం కబ్జాదారుల నుండి మాకు ప్రాణహాని ఉందన్నారు.న్యాయం జరగదని మనోవేదనతో ఇందులో ప్లాట్ కొనుగోలు చేసిన సీనియర్ సిటిజన్ ఒకరు మరణించడం జరిగిందన్నారు.కావున కబ్జాదారుల నుండి మాకు రక్షణ కల్పించి,మా ఫ్లాట్లను మాకు దక్కేవిధంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.దీనిపై డిఎస్పి మాట్లాడుతూ సదరు స్థలాలకు సంబంధించిన పత్రాలు పరిశీలించి న్యాయం చేస్తామన్నారు.అక్రమంగా కబ్జాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మదనపల్లి పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న భూకబ్జాలపై రెవెన్యూ అధికారులతో కలిసి ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.

## మిట్స్ యూనివర్శిటీలో కృత్రిమ మేధస్సుపై అతిథి ఉపన్యాసం

**- జోహో కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ ఆనంద్ పళణి స్వామి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్‌టుబీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు సైబర్ సెక్యూరిటీ రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నైకి చెందిన జోహో కార్పొరేషన్ రీజినల్ మేనేజర్,ఆనంద్ పళణి స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనంద్ పళణిస్వామి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతైనా ఉందన్నారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత యంత్రాలు,అల్గోరిథములు,మెషిన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ మోడళ్ల ద్వారా సైబర్ దాడులను ముందుగానే గుర్తించి అడ్డుకునే రక్షణ కవచంగా పనిచేస్తాయని,నెట్‌వర్క్‌లలో



అనుమానాస్పద మరియు అసాధారణ ప్రవర్తనను గుర్తించడం,డేటా భద్రతను మెరుగుపరచడం, మోస పూరిత లావాదేవీలను నిరోధించడం,మాల్వేర్ దాడులను అడ్డుకోవడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. అందువల్ల ఎఐ ఆధారిత రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం, పరిశోధనలు,శిక్షణా కార్యక్రమాలు మరియు సైబర్ చట్టాలను మరింత కఠినతరం చేయడం అత్యవసరమని సూచించారు.రాబోయే డిజిటల్ భవిష్యత్తులో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ బాధ్యతాయుత వినియోగం ప్రపంచ సైబర్ భద్రతను నిర్ణయించాల్సి ఉంటుందన్నారు.విద్యార్థులు ఆధునిక టెక్నాలజీలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో డీన్-స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్రప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,కో-ఆర్డినేటర్స్ కె.పి మణికందన్,ఎమ్.ముత్తరసు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్సీడిఎస్ రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీగా సుగుణా రెడ్డి

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రెడ్డి కమ్యూనిటీ డెవలమెంట్ సొసైటీ రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీగా సోమశేఖర్ రెడ్డి భార్య బంగారు సుగుణా రెడ్డిని నియనిస్తూ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి నియామకపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన బంగారు సుగుణా రెడ్డిని రాష్ట్రమహిళా జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు.రెడ్డి జాతిశ్రేయస్సు,ఐక్యత కోసం పాటుపడాలన్నారు.రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధికి కట్టుబడి క్రమశిక్షణతో అన్ని రెడ్డి సంఘాలను సమన్వయం చేసుకుని,రెడ్ల సమస్యల పట్ల అవగాహనతో వాటి పరిష్కారం కోసం,నిస్వార్థంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బంగారు సుగుణా రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థ వంతంగా నిర్వహిస్తూ జాతి అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తానని



స్పష్టం చేశారు.తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డికి,రాష్ట్ర మహిళా కో-ఆర్డినేటర్ పద్మప్రియా రెడ్డి కి,సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధిలో మహిళలను జాగృతం చేయడంతో పాటు విద్య,ఉపాధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తూ బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి పెడతామని స్పష్టం చేశారు.

# అత్యంత వైభవోపేతంగా శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ

▪ ఘనంగా నిర్వహించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి ▪ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట కాపుపల్లి నివాసి డి ఆర్ యుసిసి సభ్యులు, వైసిపి రాయలసీమ జోనల్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని రామాలయం వద్ద గురువారం రాత్రి అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాములు పర్యవేక్షణలో వైభవోపేతంగా శ్రీ హరహర సుతుడు అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ పడిపూజ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీ అదునుకోట నరసింహుల స్వామి వారు చేతుల మీదుగా భజనలు చేస్తూ శ్రేయప్ప స్వామి శరణు ఘోషతో గ్రామ ప్రజలందరూ భక్తి పారవశ్యంతో పూజలు నిర్వహించారు. అంతేకాకుండా సుమారు మూడు గంటలపాటు పడిపూజ కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్ప స్వాములు శ్రీ అయ్యప్పస్వామి యొక్క పడిపూజలకి సంబంధించి భజన పాటలు మరియు అభిషేక కార్యక్రమాలు స్వామి తల్లెం భరత్ కుమార్ రెడ్డి దంపతులు కలిసి నిర్వహించారు. పడిపూజ కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వామి భక్తులు పడిపూజ కార్యక్రమం నిర్వహించిన భరత్ కుమార్ రెడ్డి స్వామి ఏర్పాటు చేసిన భిక్ష ను స్వీకరించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి స్వామి మాట్లాడుతూ ఈ పడిపూజ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క అయ్యప్పస్వామిభక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అంతేకాకుండా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో పడిపూజ నిర్వహించడానికి నాకు అవకాశం ఇచ్చిన శ్రీ హరిహర సుతుడు శ్రీ అయ్యప్ప స్వామి పాదారవిందములే నాకు శరణం అని తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి స్వామికి మరియు గురు స్వాములు అదునుకోట నరసింహులు స్వామి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.





# జోరుగా కోటి సంతకాల సేకరణ



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల కార్యక్రమం రచ్చబండ ద్వారా అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పివిసి పల్లి గ్రామం కొండపల్లి యందు మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ సీనియర్ నాయకులు విజయకుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ అధ్యక్షులు మూరి శివశంకర్ రెడ్డి, గ్రామం పెద్దలు పోలూరు పెద్ద వెంకట గ్రామం పెద్దలు పోలూరు పెద్ద  నరసయ్య నాయుడు, తాళ్లపాక శీను, తల్లపాక రమణయ్య, వీ శివరాం, టి వెంకటయ్య, వి చిన్న బి  సుబ్బమ్మ, ఆర్ లచ్చుమ్మ, వి లక్ష్మీదేవి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటరెడ్డి జిల్లా యూత్ కమిటీ మెంబర్ టి సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జోగి సుబ్బారెడ్డి, సయ్యద్ రిజ్వాన్ రాంపావారిపల్లి గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు మహిళా సంఘాలు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముందస్తు పరీక్ష - క్యాన్సర్ నుండి రక్ష



డా రాజసాహెబ్ ఐ యం ఏ ప్రెసిడెంట్

**పీలేరు మేజర్‌న్యూస్** : ముందస్తు పరిక్షలతో క్యాన్సర్ నుండి రక్షణ సాధ్యమే అని అందుకు సంపూర్ణ అవగాహన అవసరమని డా:రాజసాహెబ్ అన్నారు. శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసియేష అధికారులు నిర్వహించిన "క్యాన్సర్ పై విజయం – స్క్రీనింగ్ తో సాధ్యం" అంశముపై పీలేరు పట్టణం లోని వివిధ విభాగాల వైద్య నిపుణులు పాల్గొని క్యాన్సర్ నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్పరెడ్డి కాలనీలోని జిల్లాపరిషత్ హై స్కూల్ విద్యార్థులకు క్యాన్సర్ రకాలు, వాటి తీవ్రత, లక్షణాలు, చికిత్స మొదలగు అంశాలపై డాక్టర్స్ బృందం అవగాహన కల్పించి, సాధారణ స్థాయికి మించి శరీరముపై అసహజ కణాలను (కణితి) అనుమానించి వ్యాధి నిర్ధారణ సత్వర చికిత్సలు అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు, ఆరోగ్యకర జీవనశైలితో పాటు ప్రమాద కారకాల నుండి యువత దూరంగా ఉండాలని,క్యాన్సర్ కొందరికే వస్తుంది నాకు రాదనే అపోహ వద్దని మరియు,"హెచ్‌పివి టీకా ఆవశ్యకతను ప్రతి యుక్తవయస్సు బాలిక గుర్తించాలని,శరీరంలోని అసాధారణ లక్షణాలు సంబంధిత వైద్యనిపుణులచే సమస్యలు పరిష్కరించుకోవాలని , నిర్లక్ష్యం ఏమాత్రం క్షేమదాయకం కాదని,, డాక్టర్స్ బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో డా: రాజా సాహెబ్ ప్రెసిడెంట్, డా:చంద్రశేఖర్,ఐయంసి సెక్రటర్, డా:మమత లక్ష్మి,డా శ్రీనివాసులు గుప్త,డా:మానస, డా:మధురిమ, డా:హీనా,డా:తాహిర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కార్తీకమాస బలిజల వనభోజనాలకు ఆహ్వానం

బిపిఎల్ విజయ్ కుమారును కలిసిన సిటియం బలిజ నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కార్తీక మాస వనభోజనాల ఆహ్వాన పత్రికను బలిజ సేవాసమితి అధ్యక్షులు బిపిఎల్ విజయ్ కుమారుకు అందజేసి ఆహ్వానం పలికిన చిన్నతిప్పసముద్రం గ్రామ బలిజ నాయకులు ఆహ్వానిం చారు. ఆదివారం 23వ తేదీ రేగడ వద్ద గల మల్లేశ్వర స్వామి దేవాలయంవద్ద చిన్నతిప్పసముద్రం,రేగంటివారి పల్లి,కొత్తవారిపల్లి,పోతబోలు గ్రామ బలిజ సోదరులు నిర్వహించబోతున్న కార్తీక మాసవనభోజనాలకు బలిజ సేవాసమితి అధ్యక్షులు విజయకుమారును కార్యవర్గ సభ్యులు రాజ్ భవన్ రాజా,శ్రీనివాసులు,పగడాల సూరి,మదన్మోహన్,సొక్కం వేణుగోపాల్ తదితరులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిన్నతిప్ప సముద్రం గ్రామ బలిజ సేవా సమితి నాయకులు పొగాకు వీరప్రతాప్,అడపాల మురళీ మోహన్,ఓసూరి కిరణ్ కుమార్,ఉప్పు మహేంద్రలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో ప్రజా దర్బార్‌కి అనూహ్య స్పందన



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
రైల్వే కోడూరు మండలంలో రాఘవరాజుపురం టీడీపీ కార్యాలయంలో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం దిశగా ప్రజా దర్బార్ ను నడిపించిన ఇంచార్జ్  కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నడిపించారు. ప్రజా దర్బార్‌కి నియోజకవర్గ నలు మూలల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. స్థానిక పట్టణంలో ఎలక్ట్రిసిటీలో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి  ఆధ్వర్యం లో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కు ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా పార్టీ నాయకులకు వివరించారు. ప్రజల వినతులు ఆలకించిన వెంటనేసంబంధిత శాఖల అధికారులు సిబ్బందికి తక్షణం ఫోన్ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న పలు పంచాయతీ సమస్యలు, వ్యక్తిగత  సామూహిక సమస్యలు, రేషన్, విద్యుత్, రహదారులు, నీటి సమస్యలు, ఆరోగ్యానికి సంబంధించిన ఫిర్యాదులు మొదలైనవి అక్కడికక్కడే పరిష్కారం దిశగా నడిపించారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజా దర్బార్ నిర్వహణకు వచ్చిన ప్రతి పౌరుడికి సమాన ప్రాధాన్యం ఇచ్చి, వారి సమస్యలు త్వరగా పరిష్కరించడానికి పార్టీ నాయకత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనే తమ లక్ష్యమని, ఈకార్యక్రమాలు నియమితంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు స్పందిస్తూ తమ సమస్యలు వెంటనే పరిష్కార మార్గంలో పడటంపై సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు సమయానికి స్పందించడం, అధికారులతో వెంటనే మాట్లాడి చర్యలు ప్రారంభించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాలయంలో జయప్రకాశ్ , అనంత రాజు పేట టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# సిఐని సన్మానించిన బిజెపి మండలాధ్యక్షుడు సాయం శ్రీధర్ ద,బిజెపి నాయకులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన సి-చంద్రశేఖర్‌ని కలిసి శుభాకాం క్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ తోట శ్రీనివాసులు , స్టేట్ కౌన్సిల్ మెంబర్ వాకచర్ల సుబ్బారావు,మండల ప్రధాన కార్యదర్శి కుప్పాల కిరణ్,సోషల్ మిడియా కన్వీనర్ కుంభకోణం సాయి ఆచారి, మాజీ మండల ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, మరియు బాబు ఆచారి, మహిళా నాయకురాలు  కుప్పాల జ్యోతి మరియు మరికొందరు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, నూతన సీఐ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

### పోర్డు డైరెక్టర్ జె. లలితమ్మ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి గ్రామ రైతు లతో శు క్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఫోర్డ్ డైరెక్టర్ జె.లలితమ్మ ప్రకృతి వ్యవసాయంపై అధికారులకు శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రకృతి వ్యవసాయం సాగులో రైతులు రాష్ట్రానికే ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు.నేడు రసాయనఎరువులతో పండిన పంటలతో ఆరోగ్యం క్షీణించి తద్వారా పర్యావరణం కాలుష్యం పెరుగు తోందని దీని నివారణకు ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. నాటి పూర్వీకులు ప్రకృతి వ్యవసాయ పంటలతో ఆరోగ్యంతో పాటు పాడి పంటలతో సుఖంగా జీవించారని నేడు వారి స్ఫూర్తితో ప్రకృతి వ్యవసా యం పై దృష్టి సారించాలని సూచించారు. రైతులు స్థానికంగా జరిగే పశువుల ఎరువు, కషాయాలు, కృత్రిమ ఎరువులతో పండించే పంటలు భావితరా లకు ఆదర్శమన్నారు. ప్రకృతి వ్యవసాయం కోసం గుండ్లపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని వారికి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇచ్చామని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించేలా సహకరించాలన్నారు. వ్యవ సాయ, హార్టికల్చర్,సెరికల్చర్, వ్యవసాయ అను బంధ శాఖ అధికారులు, మహిళా సంఘాలు ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, ఏపీవో అంజనప్ప, కన్సల్టెంట్ ప్రల్లాద, ఫోర్డ్ సిబ్బంది రమణ, సంపూర్ణ, మండలంలోని వ్యవసాయ అధికారులు, ఎం పి ఎం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాక్ అసెంబ్లీకి అన్నమయ్య జిల్లా విద్యార్థులు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 26న అమరావతిలో విద్యార్థుల కోసం నిర్వహించనున్నమాక్అసెంబ్లీ, రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు అన్నమయ్య జిల్లా నుండి 7 మంది విద్యార్థులు ఎంపికయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. శు క్రవారం ఉదయం డైట్ నందు ఇంచార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులకుశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో విద్యార్థులకు శాసన సభ సమావేశాల నిర్వహణ విధానం, ప్రశ్నోత్తరాల సమయం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ విధులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రస్థాయి లో నిర్వహించే మాక్ అసెంబ్లీలో పాల్గొనేందుకు



ఎంపికైన విద్యార్థులలో నిమ్మనపల్లి మండలం రాచవీటి పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఎం. పార్థసారథి, పీలేరు మండలం ఎం జె పి పాఠశాల కు చెందిన కె.తేజశ్రీ ,బి కొత్తకోట మండలం బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందినజె.అనిల్ కుమార్, రాయచోటి మండలం మాసాపేట జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఎం.సుష్మ తాజ్ , వీరబల్లి మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన కొల్లి వీక్షిత, పెనగలూరు మండలంఏపీమోడల్ స్కూల్‌కు చెందిన ఎస్.నూర్ ఆయేషా, రాజంపేట మండలం బోయినపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన పట్నం రెడ్డి సాయి లు ఉన్నారు. ఈ సందర్భంగా డీఈవో సుబ్ర హ్మణ్యంమాట్లాడుతూరాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీలో పాల్గొనే అద్భుత అవకాశం మన జిల్లాకు చెందిన విద్యార్థులకు లభించడం గర్వకారణం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, శాసన వ్యవస్థపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్స్ శివారెడ్డి, రామలక్ష్మి, విద్యార్థులు ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, సమగ్ర శిక్ష ఏపీవో చంద్రశేఖర్, ఏఎస్ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 ఫుట్ బాల్ విజేతలుగా విశాఖపట్నం,అనంతపురం

- ట్రోఫీ,మెడల్స్ ప్రదానం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర అండర్ – 14 జట్టుకు ఎంపిక




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా మదనపల్లి పుంగనూరు రోడ్డులోని గ్రీన్ వ్యాలీ ఇంటర్నేషనల్ హైస్కూల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య మరియు చంద్రమాకులపల్లి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరుగు తున్న అండర్– 14 బాలుర విజేతలుగా విశాఖపట్నం,బాలికల విజేతగా అనంతపురం జట్లు నిలిచాయి.మొదటగా బాలుర ఫైనల్స్‌లో విశాఖపట్నం,చిత్తూరు జట్లు తలపడగా విశాఖ పట్నం రెండు గోల్స్‌తో చిత్తూరుపై విజయం సాధించి విజేతగా నిలిచింది.బాలికల ఫైనల్స్ లో అనంతపురం జట్టు కడప జట్టుపై రెండు గోల్స్ తో విజేతగా నిలిచిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి డాక్టర్ ఎస్.బాబు,అడ్మిన్ కార్య దర్శి శారద,ఆర్గనైజింగ్ కార్యదర్శి మురళీధర్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లెశాసనసభ్యులు షాజహాన్ బాషా హాజరై విజేతలకు ట్రోఫీ,మెడల్స్ ప్రధానం చేశారు. విజేతలైన జట్లకు శాసనసభ్యులు షాజహాన్ భాషా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్ 14 జట్టుకు ఎంపిక చేసినట్లు అబ్జర్వర్ పాల్ తెలి పారు. రాష్ట్ర అండర్ 14 బాలికల జట్టు : లోహితచందన,విష్ణుప్రణవి,షర్మిల,అమృత (అనం తపురం),గానవి,నిఖిల,మోక్ష రెడ్డి (చిత్తూరు), మైతిలి, శ్రీలత,ఈశ్వరమ్మ (కడప) నైమా,రిషిత (వెస్ట్ గోదావరి),మాహి ఫిర్దోస్ (నెల్లూరు),అశ్విని (ఈస్ట్ గోదావరి),నిఖిత రెడ్డి ( కర్నూలు),లాస్య (విశాఖపట్నం),రోహిణి (శ్రీకాకుళం) వర్షిత రెడ్డి (కడప)లు ఎంపికయ్యారు.స్టాండ్ బైలుగా జ్ఞాన పరమేశ్వరి(విజయనగరం),లోకేశ్వరి (అనంత పురం), దుర్గా ( గుంటూరు) అవంతి (కడప) తనుశ్రీ (అనంతపురం),అమీమా (చిత్తూరు) ఎం పికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సభ్యులు అన్సర్,కిరణ్,దిలీప్, మహేంద్ర ,ఉమా దేవి, వరలక్ష్మి,భారతి,నాయక్,బాలాజీ ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిన్నంపల్లి గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోబ్బురివారిపల్లి నందు లింగిరెడ్డిపల్లి చిన్నంపల్లి, గ్రామస్తులతో కలిసి రచ్చబండ కార్యక్రమం వైయస్సార్సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీని వాసులునిర్వహించారు.మండలకన్వినర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని పార్టీ నాయ కులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి,సర్పంచ్ ఈశ్వరయ్య, శ్రమనాబోయిన ముని ప్రతాప్, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి,మాజీమార్కెట్‌యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, దీపక్ రెడ్డి, వెంకట్ రెడ్డి,క్రిష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి, తిరుపాల్, ఈశ్వర్, రమణ, సుబ్రహ్మణ్యం, శివ కుమార్,పెంచల్‌రెడ్డి,రమణరెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, సుబ్బారాయుడు, వెంకటరమణ, శ్రీనివాసులు



రాజు, గిరి రాజు,వెను రాజుమల్లికార్జున్ రాజు, చంగల్‌రాజు,అనంతరాజు,నారాయణరాజు, సుబ్ర హ్మణ్యం రాజు, శ్రీకాంత్ రాజు వైఎస్‌ఆర్సిపి నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు

# మస్జిద్-ఎ- అబూ హనీఫాలో ప్రత్యేక ప్రార్థనలు

### – హాజరైన వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** పవిత్ర శుక్రవారం ప్రతి ముస్లిం మసీదులో నిర్వహించే ప్రార్థనలలో పాల్గొని ఆధ్యాత్మిక చింతన పెంచుకోవడం, పరోపకా రం,దానధర్మాలు సమజ హితం కోసం పాటుపడే విధంగా సన్మార్గంలో నడవడం అల్లాహ్ కు ప్రియమైనదని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం నిమ్మనపల్లెలో మస్జిద్ – ఎ – అబూ హనీఫాలో ప్రత్యేక ప్రార్థనల లో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సం దర్భంగా నిసార్ అహమ్మదుకు స్థానిక ముస్లింలు ఘనస్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో హాజరైన ముస్లింలు నిసార్ అహమ్మదును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లింమతపెద్దలుసాదరస్వాగతంపలికి ప్రార్థనలు చేపట్టారు.ప్ర పార్థనల అనంతరం నిసార్అహమ్మద్ స్దానికులతో కలిసియోగక్షేమాలు తెలు సుకున్నారు.ఈప్రార్థనలలోదాదాఖాన్,నూర్‌మొహిద్దీన్,ఖాదర్ బాషా, మోమిన్ పీర్,రెహ్మాన్,రఫీ,ఇర్ఫాన్ షేక్,ఖాసిం, అష్రఫ్,షరాఫత్, ఎన్.నవాజ్, ఫక్రుద్దీన్, యూనస్,నూర్,సాదిక్,ఆరిఫ్,నాసిర్,మజర్,షానవాజ్,జైనుద్దీన్, సత్తార్‌భాయ్, అమ్జాద్‌భాయ్,యాసిన్, అబ్దుల్లా,ఇర్ఫాన్ ,రేయాన్,అబిద్ పాల్గొన్నారు.

# మహిళలు పరిశ్రమల వైపు దృష్టి పెట్టండి

### డిఆర్డిఏ పీ.డి నాగేశ్వరరావు




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం ఐకెపి కార్యాల యంలో శుక్రవారం జిల్లా డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు నియోజకవర్గ స్థాయి మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలలోని సభ్యులు భవిష్యత్తులో జీవనోపాధి అవకాశాలు పెంపొందించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి వ్యవసాయం, వ్యవసాయేతర ఆదాయ వనరులు ఎంచుకోవాలన్నారు. మహిళలు పరిశ్రమల వైపు దృష్టి సారించి ప్రాసెసింగ్ యూనిట్లు ద్వారా మార్కెటింగ్ తో భవిష్యత్తు ప్రణాళిక రూపొందిం చుకోవాలన్నారు. మహిళా సంఘాలు పరిశ్రమల ఏర్పాటుతో పలు రకాల వ్యాపారాలు వైపు దృష్టిసారించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. మహిళా సభ్యులు బ్యాంకుల ద్వారా పాలు రకాల రుణాలను పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లు సహకరిస్తున్నాయని ఇందుకుడిఆర్డిఏమీకుఅండగాఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, ఎపీఎంలు గంగాధర్, శ్రీలక్ష్మి, నాగార్జున, శ్రీనిధి మేనేజర్ అమరావతి, సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష, ఐకెపి అధ్యక్షురాలు రామలక్ష్మి మహిళ సమైక్య సభ్యులు పాల్గొన్నారు

# వైసిపి వీడి టిడిపిలో చేరిన 30 కుటుంబాలు

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం పెనగలూరు మండలంలోని ఈటమాపురం పంచాయతీకి మరియు నాయుడువారి పల్లె గ్రామాల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతు న్నాయి రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు గ్రామ ప్రజలు ఈ చేరికలకు ఘన స్వాగతం పలికారు.



# రేపే భగవద్గీత కంఠస్థ పోటీలు




**రాజంపేట,మేజర్ న్యూస్ :** గీతా జయంతిని పురస్కరించుకొని 23వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి అన్నమయ్య జిల్లా స్థాయి భగవద్గీత పోటీలు జరుగనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి గోపి బాబు, ధర్మాచార్యులుగంగనపల్లి వెంకటరమణలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6-9తరగతులలోపువిద్యార్థులు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగం, 10, 11, 12 తరగతుల విద్యార్థులు 16వ అధ్యాయం దైవాసుర సంపద్విభాగయోగం శ్లోకాలను కంఠస్థం చేసి చెప్పాల్సి ఉంటుందన్నారు. 18 - 45 సంవత్సరాల వయసు వారు భగవద్గీత - భావ విశ్లేషణ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొనవచ్చున్నారు.ప్రతి విభాగం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని, విజేతలైన వారికి నగదు బహుమతితో పాటు, మొమెంటో, సర్టిఫికెట్ అందజేయడం జరుగు తుందని వారు తెలిపారు. కావున అన్ని పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను హాజరయ్యేలా చూడాలని వారు కోరారు.ఈ పోటీలకుహాజరయ్యే బాల బాలికలకు శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

# క్షణికావేశంతో విద్యార్థి ఆత్మహత్య

**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** కాలేజీకి వెళ్లి తన బిడ్డ చదువుకోవాలి. తాము మట్టిలో పడే కస్టాలు తన బిడ్డ పడకుండా ప్రయోజకుడు కావాలని కలలుకన్న ఆ తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చాడు. అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గంలోని రామసముద్రం మండలం, ఎలక పల్లె గ్రామం, జక్కంవారిపల్లికి చెందిన వెంకటేష్ కొడుకు అభిషేక్ (17) రాత్రి విషం తాగగా కుటుంబీ కులు మదనపల్లెకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూశుక్రవారం ఉదయం తనువు చాలించాడు. చిన్న చిన్న కారణాలకు ఎంతోమందిక్షణికావేశంలోతమప్రాణాలను తీసుకుంటున్నారు. విద్యార్థిదశలో కౌన్సెలింగ్ఇస్తేఇలాంటివి అడ్డుకోవచ్చని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ఆదర్శ గ్రామపంచాయతీగా ఒంటిమిట్ట

### చెత్త ఇవ్వండి సంపద తీసుకోండి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్టలో.స్వర్ణంధ్ర స్వచ్ఛందర స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఒంటిమిట్ట గ్రామపంచాయతీ నీ ఆదర్శ గ్రామపంచాయతీగా ప్రభుత్వం ప్రకటించింది తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర అవగాహనలో భాగంగా శుక్రవారం నాడు ఒంటిమిట్ట పురవీధుల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పొడి చెత్త అప్పగిస్తే తిరిగి సంపదను ఇస్తామన్నారు పొడి చెత్తలో ప్లాస్టిక్ ఇనుము. ప్లాస్టిక్ బాటిల్లు సిల్వర్ రాగి ఇత్తడి అట్టలు గాజు సీసాలు స్టీల్ వంటి పొడి చెత్తను పంచాయతీకి అప్పగిస్తే దానికి బదులుగా నిత్యావసరసరుకులుఇస్తామన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి. ఎంపీడీవో సుజాతమ్మ. ఒంటిమిట్ట సర్పంచ్. కే సుజాతమ్మ. డిప్యూటీ ఎంపీడీవో శ్రీలత. బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు. మంటపంపల్లి ఎంపిటిసి సుంకేసుల భాష. ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్. 12పంచాయతీలకార్యదర్శులు.చెరువువైస్ చైర్మన్ కట్ట యాదయ్య. గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వెలిగల్లు ప్రాజెక్టు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### రాబోయే ఆకస్మిక వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఉండాలి - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**గాలివీడు,మేజర్‌న్యూస్:** రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టు అధికారులు ఎప్పటికప్పుడు వరదలను అంచనా వేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రానికి సమీపంలోని వెలిగల్లు ప్రాజెక్టు ను పరిశీలించారు. వెలిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 4.64 టీఎంసీలని ప్రస్తుతం 4.15 టీఎంసీలు ప్రాజెక్టులో నీటి నిల్వ కలదని ఇంకా కేవలం 0.51 టీఎంసీలు ప్రాజెక్టులోకి నీరు చేరితే పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిండుతుందని ప్రాజెక్టు అధికారులు కలెక్టర్కు వివరించారు. గత మూడు నెలలుగా పొడి ఎడమ కాలువల ద్వారా గాలివీడు లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాలలోని 59 చెరువులను నింపామని ఇంకా కేవలం 15 చెరువుల మాత్రమే నింపాలసి ఉందని వీటిని కూడా త్వరలో నింపుతామని ఆయనకు తెలియజేశారు. ఆకస్మికంగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వచ్చి వరదల పైన అధికారులందరూ ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. నీళ్లు వదిలిన కుడి ఎడమ కాలవల పైన పర్యవేక్షణ చేయాలనిప్రాజెక్టుఅధికారులకుకలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కుడి ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఎస్ఈ వెంకటరామయ్య, భరత్ కుమార్, డిఈ ఈ భాస్కర్ బాబు, ఏఈఈలుగంగాధర్, సాంబశివుడు, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకయ్య,తదితరప్రాజెక్టుఅధికారులు పాల్గొన్నారు.



# పుల్లంపేటలో శుభ్రత- పరిశుభ్రత కార్యక్రమం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలోని పుల్లంపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో 'శుభ్రత-పరిశుభ్రత' (క్లీన్ అండ్ గ్రీన్) కార్యక్రమం నిర్వహించారు ప్రతిరోజు చెత్త సేకరణ వాహనం ప్రతి ఇంటి దగ్గరికి వచ్చి ఆగుతుందని, గ్రీన్ అంబాసిడర్లు అందుబాటులో ఉండటం వలన ప్రజలు వారికి సహకరించి, తమ ఇంటి చెత్తను బయట పారబోకుండా సేకరణ వ్యవస్థకు అందచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. పుల్లంపేట మండలంలో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు, అందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. పుల్లంపేటలో వీధుల యందు కలియతిరిగారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఆహ్వానించారు.గ్రీన్ అంబాసిడర్లకు సూచనలు ఇస్తూ, గ్రామ ప్రజలను సంప్రదించి చెత్తను సరిగా వేరు చేయడం మరియు సేకరించడంలో మార్గదర్శకత్వం వహించాలని సర్పంచ్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్ రెడ్డి, ముత్తయ్య, గ్రామ ప్రజలు మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# దోమల పట్ల జాగ్రత్త వహించండి

### జిల్లా వైద్యాధికారి, డాక్టర్ నాగరాజు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్:** దోమలు ఉత్పత్తి చెందకుండా నివారణ కొరకై పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని కడప డిఎంహెచ్‌వో నాగరాజు తెలిపారు మండలంలోని మాధవరం 1 పార్వతీపురం గ్రామంలో శుక్రవారం, డ్రై డే, ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని పలు సలహాలు సూచనలు తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం పార్వతిపురం నందు డిఎంహెచ్ఓ నాగరాజు మాట్లాడుతూ రాత్రి వేళలో దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు తప్పకుండా వాడాలని, దోమ పుట్టకుండా, మీ పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూడాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకుంటే సీజన్ వ్యాధులు దరిదాపుల్లోకి రావని సూచించారు కుష్టి వ్యాధి సర్వేలో భాగంగా వ్యాధిగ్రస్తులను పరామర్శించి తగు జాగ్రత్తలు సూచించారు కాళ్లు వంకర, ఉన్న పేషెంట్లు ఫిషియోథెరపీ చేపించుకోవాలని మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ నవంబర్ 17 నుండి గ్రామీణ ప్రాంతాలలో స్పర్శ లేని పొడలు ఉన్న పేషెంట్లను గుర్తించి జాగ్రత్తలు సలహాలు సూచించామని తెలిపారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రత, పరిశుభ్రత పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి సోమవారం



దోమలకు నిలయంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి, నివారణ కొరకై తగు ఏర్పాట్లు చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని మీ గృహాలలో పూల మొక్కలు, ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బోండాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని దానివల్ల దోమలు ఉత్పత్తి చెందకుండా నివారించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రవిబాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ డీపీఎమ్ఓ రాఘవ, హెల్త్ సూపర్వైజర్ రమణయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యపూజేశ్వర కోనలో అపరిశుభ్రత తొలగింపు



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** నిత్య పూజేశ్వర కోనలో అపరిశుభ్రత ప్రాంతాలను పూర్తిగా తొలగింపు చేపట్టారుచ మండలం లోని వంతాటిపల్లి గ్రామంలంక మల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన లో వన్యప్రాణుల సంరక్షణ కొరకై పంచలింగాల గుడి, వద్ద ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాలను పూర్తిగా శుక్రవారం తొలగింపు చేపట్టారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జింగిటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిత్య పూజేశ్వర కోనకు కార్తీక మాసోత్సవాల సందర్భంగా 4 వారాలపాటు జరిగిన కార్యక్రమాల్లో భక్తులు పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చారని సన్నిధానంలో మరియు పంచలింగాల గుడి సమీప ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్, వంటి వ్యర్థ పదార్థాలను కూలీలచే,పూర్తిగా తొలగింపు చేపట్టామని వన్య ప్రాణుల సంరక్షణ కొరకై పూర్తిగా తొలగింపు చేపట్టి,బ్లీచింగ్, అబిట్ పిచికారి చేశామని భక్తులకు మెరుగైన వసతుల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని మహిళలకు చాయిలెట్ గదులు, స్నానపు గదులు శాశ్వతంగా నిర్మించడానికి ఎండోమెంట్ ఇంచార్జ్ ఈవో శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పనులు చేపడతా మన్నారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది, చంద్ర, కూలీలు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం ఎండపల్లి గ్రామం, జంగంరెడ్డిగారిపల్లిలో జిల్లా ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ వెంకట మోహన్ ఆధ్వర్యంలో రైతు శ్రీమతి జయమ్మ వేరుశనగ పొలంలో 5ఐ5 పద్ధతిలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ ప్రయోగానికి ముందుగా పద్ధతిలో వేరుశనగ పంటలో పెసలు, నువ్వులు విత్తడం ద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు. ఈసందర్భంగా డీపీఎం వెంకట మోహన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వేరుశనగ పంట సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు గణనీయంగా తగ్గి, భూసారం పెరిగి, దిగుబడి కూడా ఎంతో మెరుగుపడు తున్నట్లు తెలిపారు. వేరుశనగ పంటలో పెసలు నువ్వులు చల్లి భూమి 365 రోజులు భూమిని కప్పి ఉంచే విధంగా చేయడంతో పాటు, కంది, అనప, అలసంద, ఆముదము, మొక్కజొన్న, గోరుచిక్కుడు, బెండ వంటి అనేక అంతరపంటలు ఉండడం వలన భూమికి సజీవ ఆచధన లాగా తయారవు తుందిపెరుగుతున్నాయని వివరించారు. అదనంగా జొన్న, సజ్జ వంటి రక్షక పంటలు విత్తడం వల్ల ముఖ్య పంటకు చీడపీడల ముప్పు తగ్గి, ఖర్చులు కూడా తగ్గుతున్నాయని తెలిపారు. అన్ని రకాల అంతరపంటలు,రక్షకపంటలు ఎర్రపంటలను కలిపి సాగు చేయడం వల్ల జీవవైవిధ్యం పెరిగి, భూసారం మెరుగు పడటం ద్వారా వేరుశనగ పంట దిగుబడి గణనీయంగా పెరిగినట్లు చెప్పారు. ఈ వేరుశనగ ఏ-గ్రేడ్ మోడల్‌లో అంతరపంటల ద్వారా మంచి అదనపు ఆదాయం రావడంతో పాటు, 5ఐ5 పంటకోత ప్రయోగంలో 8.50 కిలోల వేరుశనగ కాయలు లభించాయని, దీని ఆధారంగాఎకరాకు సుమారు 22 బస్తాల దిగుబడి అంచనా వేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగుపెట్టి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందాలని, ఆరోగ్యకరమైన ఆహారం పండిం చాలని డీపీఎం వెంకట మోహన్ రైతులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో రైతు జయమ్మ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌పిడిసి రాష్ట్రస్థాయి నిరసన ధర్నా కార్యక్రమం

**పెనగలూరు,మేజర్‌న్యూస్** : అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఈనెల అనగా నవంబర్ 24న జిల్లా కేంద్రాలలో డిసెంబర్ 10వ తేదీన రాష్ట్ర ఎస్‌పిడిసి కార్యాలయం ఎదుట ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు నిరసన తెలుపుతున్నట్లు ఇతర ఉద్యోగులు ఎంఈఓ లకు గిరి వరదయ్య నాగసుబ్బ రాయుడు లకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు నిరసన కార్యక్రమాలు తెలిపే సందర్భంగాసామూహిక సెలవు పత్రం అందిస్తు న్నట్లుఈసందర్భంగాతెలిపారుకార్యక్రమంలోఎంఐఎస్ విజయ కుమార్.. కంప్యూటర్‌ఆపరేటర్‌రాజేశ్వరి.. అకౌంటెంట్ బి శివరామరాజు సిర్‌ఎంటీలుజి సుజాతమ్మ..ఎంశశికళ..పి నరసింహులు,పిబాదుషామెసెంజర్ జి సుబ్బరా యుడుఅందరూకలిసి మండల విద్యాశాఖ అధికారులు అయిన గిరివరదయ్య టి నాగ సుబ్బరాయుడు సామూహిక సెలవు పత్రం ఇవ్వడం జరిగింది.



## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి విరాళం

**నందలూరు మేజర్‌న్యూస్:** నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయం నిర్మాణానికి దండు నాగేశ్వరావు వారి ధర్మపత్ని శ్రీమతి దండు శ్రీవాణి , కుమారుడు చి. దండు వెంకట వశిష్ట్ లు 20,000/- రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు ఏనుగుల బాలాంజనేయులుఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామిదేవాలయంనిర్మాణానికిదాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేడా వెంకట కుమార్, పెమ్మానబోయిన యల్లయ్య,తోట శివశంకర్, ముమ్మడిశెట్టి సుధాకర్, రాచురి మురళి, మన్నెరి మారందమా, బెస్త సుబ్రహ్మణ్యం, రాము, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# ఎల్‌సిడిసి సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

– గున్నికుంట్ల ఆరోగ్య ఉప కేంద్రం ఆకస్మికతనిఖీ – ఆశలు చేస్తున్న సర్వే ని పరిశీలించిన అదనపు డిఎంహెచ్వో రాధిక



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని అదనప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాధిక సిబ్బందికి సూచించారు. శుక్రవారం సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గున్నికుంట్ల ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అందులో జరుగుతున్న ఎల్‌సిడిసి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలోని ప్రతి వ్యక్తినికలసిఇంటిలోఎవరికైనా రాగిరంగు మచ్చలు ఉన్నాయాఅనిఅడిగితెలుసుకోవా లన్నారు . అలాగే స్పర్శ లేని మచ్చలు ఉన్నాయో లేవో గుర్తించాలని సిబ్బందికి సూచించారు. కాలి వేళ్ళు, చేతులు వేళ్ళుతిమ్మిర్లుఉన్నాయాఅని అడిగి తెలుసుకోవాలని తెలిపారు. ఆశ కార్యకర్తలు చేస్తున్న చేస్తున్న సర్వే ని పరిశీలించారు. వర్షాకాలం వచ్చిందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు దోమల బారి నుండి కాపాడుకోవడా నికి దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, కృష్ణవేణి, సంధ్య, ఆశా వర్కర్ అనూషా తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ పంచాయితీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

– గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమం – జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ



**సంబేపల్లి మేజర్ న్యూస్** : మండలంలోని ప్రతి పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చేదిద్దడమే మన అందరి ముందున్న ముఖ్య లక్ష్యం అని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ పేర్కొన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దేవపట్ల సచివాలయ పరిధిలో గ్రీన్ అంబాసిడర్లకు చెత్తను సేకరించే విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద గ్రీన్ అంబాసిడర్ లు చెత్తను సేకరించాలన్నారు పొడి చెత్త తడి చెత్తను వేరువేరుగా చేసుకుని సేకరి ంచుకోవాలన్నారు ప్రతి ఇంటికి చెత్త బుట్టలను అందజేసి వాటి ద్వారా చెత్తను సేకరించాల న్నారు. గ్రామంలోని ఏదో ఒక పల్లెలో ప్రతిరోజు గ్రీన్ గార్డ్స్ గ్రీన్ అంబాసిడర్లు తమ పనుల్లో నెమగ్నమై ఉండాలన్నారు . నవంబర్ 20 నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు . పేడ దిబ్బలు చెత్తాచెదారం నివాస ప్రాంతాలకు దగ్గరగా లేకుండా చూడాలని సూచించారు. వీధుల్లో నీరు నిల్వ లేకుండా చూడడం ద్వారా దోమలు బెడద జ్వరాల బారి నుండి మనల్ని మనము రక్షించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సునీల్, ఏడి కరిముల్లా బేగం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ ర్యాలీ



**వీరబల్లి, మేజర్‌న్యూస్** : పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే అందరు ఆరోగ్యవంతులుగాఉంటారనిసర్పంచు సోమారపు నాగార్జునాచారి, ఎంపీడీవో గౌస్బషాలుపేర్కొన్నారు.మట్లిగ్రామంలోశుక్రవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంను అధికారులు, పారిశుధ్య కార్మికులతో నిర్వహించారు. ఈ సందర్భంగా అపరిశుభ్రత ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. ఎల్లంపల్లిలో నీటి నిల్వ లేకుండా చూడాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనం తరం చెత్త సేకరణ కేంద్రాన్ని శుభ్రం చేసి వినియో గంలోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలోర్భంగాఅపరిశుభ్రత ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. ఎల్లంపల్లిలోనీటినిల్వడాచూడాలనిస్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం చెత్త సేకరణ దాన్ని శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ భసిరెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఎఈ ప్రసాద్, ఇన్చార్జి ఈవోఆర్డీ వరప్రసాద్, గ్రామ కార్యదర్శులు చంద్రుడు పాల్గొన్నారు.



# రేపు జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు పార్టీ కార్యాలయంలో రేపు(ఆదివారం)తంబళ్ళపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో ఆరు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో ఆత్మీయ సమావేశం జరుగుతుందని కావున ఉదయం 10 గంటలకు నియోజకవర్గం అభివృద్ధి జనసేన పార్టీ బలోపేతంపై సమావేశం మరియు జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం రోజున రక్తదాన శిబిరం కార్యక్రమన్ని విజయవంతం చేసే విధి విధానాలు పై చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియో జకవర్గంలోని జనసేన ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని సాయి నాథ్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి ఆవాస యోజన కింద, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలు మరియు తక్కువ ఆదాయ వర్గాలతో సహా పట్టణ పేదలకు 4 కోట్ల ఇళ్ళు నిర్మించాలని ప్రతిపాదించబడింది.కనుక, తేదీ 25.11. 2025దీలోగాస్వంత స్థలం ఉన్న వారు గానీ, స్వంత స్థలం లేని వారు గానీబీ మరియు బేస్ మెంట్ , లింటల్ లెవెల్ వరకు నిర్మితం అయి గానీ , కాక పోయిన గానీ ఇండ్ల కొరకు ధరఖాస్తు లను సంబ ంధిత సచివా లయం లో ఇంజనీరింగ్/వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద ధరఖాస్తు చేసుకోవచ్చు. కావున ఇది గమనించి అర్హులైన వారు ధరఖాస్తులు పెట్టించ వచ్చు.సూచనలు ఇంత వరకు మీ రేషన్ కార్డు లో ఉన్న ఏఒక్కరికి ఇల్లు లేని యడల అప్లై చేసు కోవచ్చు.కుటుంబ సంవత్సరా ఆదాయం 18 లక్షలకు మించకూడదు.ఇంతకు ముందు అప్లై చేసి ఇల్లు రానివారు, వారి అప్లికేషన్ ప్రియారిటీ స్టేటస్ సచివాలయం లో చేసుకొని, వారి సూచన మేరకు అప్లై చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు అన్నారు.

# గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలిని విధుల నుంచి తొలగించాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు గణిత శాస్త్ర మహిళా ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న పరిమళను విధుల నుంచి తొలగించాలని నేడు మాల మహానాడు, దళిత బహుజన విద్యార్థి విభాగం, కాంగ్రెస్ పార్టీ, నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించిన పరిమళ భర్త పాఠశాలలోని విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక దాడికి పాల్పడ ఘటన మరువకముందే పీలేరు అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మరొక సంఘటన వెలుగు చూద్దాం బాధాకరమని లక్కిరెడ్డిపల్లి లో జరిగిన సంఘటనలో ప్రిన్సిపల్ పరిమళను సస్పెండ్ చేసి ఆమె భర్తపై ఫోక్సో కేసు నమోదు చేశారు. అనంతరం పరిమళను పీలేరు గురుకుల పాఠశాలకు గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా రావడం ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకపోగా పాంశాలలోని విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం విద్యార్థినులచే చేయకూడని పనులు చేపించుకోవడం వారికి లైంగిక పరమైన విషయాలు తెలియజేయడంవారి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ సాటి ఉపాధ్యాయుని పట్ల అవమానకరంగా అవహేళనగా మాట్లాడడం విద్యార్థులకు పాటలు చెప్పకపోగా వారిని బానిసలుగా చూస్తూ తన ఇష్టానుసారం వారి తలలను తరగతి గదిలోని బల్లలకు వేసి కొట్టడం మోకాళ్లపై రోజుల తరబడి నిలబెట్టడం ఇలాంటి ద్వేశ్చర్యలకు పాల్పడుతున్న మహిళా ఉపాధ్యాయుని విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీసి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పడం ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పులు లేవని, విద్యార్థినుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు డి సి ఓ ఉదయ్ శ్రీ కి ఫిర్యాదు చేసి తక్షణమే మహిళా ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, దళిత బహుజన విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులుదుబ్బాశ్రీకాంత్, మద్దెల వినోద్ కుమార్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగం,రాజకీయాల్లో కడిగిన ముత్యం నిస్సార్ అహ్మద్

– ఆయనపై తెలుగుదేశం నాయకుల విమర్శలు అర్థరహితం – వైకాపా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గవైఎస్ఆర్సిపిసమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఉద్యోగం,రాజకీయాల్లో కడిగిన ముత్యం అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,బీసీ జనార్ధన్ రెడ్డిలు మదనపల్లిలో పర్యటిం చడం జరిగిందన్నారు.వీరి పర్యటన వల్ల మదన పల్లెకు ఏమి ప్రయోజనం లభించిందని ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా నిస్సార్ అహమ్మద్ ఆరోపణలు చేశారన్నారు.వాస్తవానికి నలుగురు మంత్రుల వల్ల మదనపల్లికు ఏమి ప్రయోజనం లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలుసనని చెప్పారు.అయితే తెలుగు దేశం పార్టీ నాయకులు ఆర్.జె వెంకటేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాంలు నిస్సార్ అహమ్మదుపైన విమర్శలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలోని కీలకమైన శాఖలకు మంత్రులుగా మదనపల్లిలో పర్యటించారని,వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధికి ఎంత నిధులు ఇచ్చారో చెప్పాలని సూచించారు.30 సంవత్సరాల పాటు పంచాయతీ రాజ్ ఇంజనీరుగా,గత రెండేళ్లుగా వైసిపిరాజకీయ నాయకుడిగా పనిచేసిన ఎక్కడగాని నిస్సార్ అహమ్మద్ అవినీతికి పాల్పడలేదని తెలిపారు.ఇలాంటి వ్యక్తి విమర్శలు చేసిన నాయకులుక్షమాపణ చెప్పాలని ఆవుల మల్లికార్జున డిమాండ్ చేశారు.మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరంచేసిపేదవిద్యార్థులకుతీవ్ర నష్టం కలిగించారని చెప్పారు.మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవరాల్లో కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమాన్ని వైసిపిఎమ్మెల్యేలు,మాజీమంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్య నాయకులు చేస్తున్నట్లు తెలిపారు. మదనపల్లిలో ఈ కార్యక్రమాన్ని నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలోబ్రహ్మాండంగానిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేటఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో తిరిగి వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామాలలో మెరుగైన పారిశుధ్యానికి కృషిచేయండి

– ఎంపిడిఓ శ్రీధర్ రావు సూచనలు

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** గ్రామాలలో మెరుగైన పారిశుధ్యానికి కృషిచేయా లని పెద్దమండ్యం ఎంపిడిఓ శ్రీధర్ రావు సూచించారు.శుక్రవారం మం డలంలో జరుగుతున్న చెత్తసేకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విధుల్లో చెత్త నిలువ ఉండకుండా పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు చెత్తసేకరణ చేయాలని తద్వారా ప్రజలను అంటువ్యాధులు భారి నుండి కాపాడాలని సూచించారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాలలో దోమలు వృద్ధి చెంది విష జ్వరాలకు కారణమవుతున్నాయన్నారు.పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపి తడి,పొడి చెత్తలను వేరు చేయాలని సూచించారు.ప్రజల సైతం చెత్తను ఎక్కడపడితే అక్కడ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో వేసి పరిశుభ్రతకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# కదిరి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా,కదిరిలో వెలసిన శ్రీకదిరి లక్ష్మీ నరసింహస్వామి స్వామివారిని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు శుక్రవారం దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి,స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలుఅందజేశారు.ఈసందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో కదిరి నరసింహస్వామి ఆలయం ఒకటన్నారు.ఈ ఆలయానికి సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా లక్ష్మీ నరసింహ స్వామి ప్రసిద్ధిగాంచా రన్నారు.ప్రతి ఏడాది ఇక్కడ నిర్వహించే తేరుకి ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు.లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారాలని ఆకాంక్షించారు.ఆయనవెంటరాజంపేట పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి దొరస్వామినాయుడు,రాష్ట్రతెలుగుయువతనాయకులు సాలంకి హనుమంతరావు,కుందిరి శ్రీనివాసులు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంటిమిట్ట సి.ఐ నరసింహారాజు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి.ఐ నరసింహా రాజు రాజంపేట తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియో జకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుని మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం నాడు తన క్యాంప్ కార్యాలయం నందు ఇన్చార్జ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం మండల పరిధిలో శాంతి భద్రతల గురించి ఇరువురు కాసేపు చర్చించుకున్నారు.

# రైల్వే కోడూరు రూరల్ సీఐగా శ్రీనివాసులు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు రూరల్ సీఐగా డి శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోరుమామిళ్ల నుండి బదిలీపై ఇక్కడికి వచ్చిన ఆయన,ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవని ఆయన తెలిపారు. మండలాలలో శాంతిభద్రతలకుఆటంకం కలిగిస్తే కఠినంగా చర్యలుతీసుకుంటామనితెలిపారు.మండలాలలోకోడి పందాలు, పేకాట,మటక లాంటివి నిర్వహిస్తే ఎవరిని వదిలి పెట్టబోమని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుడికి డాక్టరేట్



**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న నాగ సురేంద్ర రెడ్డి అనంతపురం జేఎన్ టీయు యూనివర్సిటీ నుంచి డాక్ట రేట్ పొందినట్లు తెలిపారు. కెమిస్ట్రీ విభాగంలో మెథడ్ డెవలప్మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ జీనో టాక్సిక్ ఇంప్యూరిటీస్ ఇన్ సెలెక్టివ్ డ్రగ్స్ బై యూజింగ్ ఎల్ సి -ఎం ఎస్ /ఎం ఎస్ టెక్నిక్ అనే అంశంపై జేఎన్టీయూ వీసి, ఓఎస్డి ,ప్రొఫెసర్ దేవన్న పర్యవేక్షణలో పరిశోధన సమర్పించినందుకుగాను యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూయేషన్‌ప్రొఫెసర్‌నాగప్రసాద్‌నాయుడు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది డాక్టరేట్ పొందిన పొందిన అధ్యాపకుడు నాగ సురేంద్ర రెడ్డిని అభినందించారు.

విలేకరులు కావలెను

19 సంవత్సరాలుగా నిజాన్ని నిర్భయంగా రాస్తూ,అందరి మన్ననలు పొందుతున్న నేటి దిన పత్రిక సూర్య పత్రికలో క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

లక్కిరెడ్డి పల్లి, గాలి వీడు,రామాపురం,గుర్రంకొండ, వాల్మీకిపురం, తంబళ్లపల్లె, పిటిఎం, రామసముద్రం,ఓబులవారిపల్లి,పెనగలూరు,

నియోజకవర్గంలో ఈ మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9515583664